క్లుప్తంగా

నూతన పద్ధతుల్లో బోధన చేయాలి

పుల్లలచెరువు: విద్యా వ్యవస్థలో ప్రభుత్వ తీసు కొస్తున్న నూతన పద్ధతుల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన చేయాలని ఎంఈవో శామ్యూల్ జాన్, ఇందిర ప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక కేజీబీవీలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు బైజూస్, ఐఎఫ్‌పీ ప్యానల్‌పై ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. ఎంఈఓలు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ప్రభుత్వం తీసుకొస్తు నూతన పద్ధతులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని విద్యార్థులకు బోధన చేయాలన్నారు. అనంతరం ఆర్‌పీలు బైజూస్, ఐఎఫ్‌పీలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ట్యాబ్‌లు, ప్యానల్ ఎలా ఉపయోగించాలి, విద్యార్థులకు ట్యాబ్‌ల ద్వారా సులభ రీతిలో ఎలా బోధన చేయాలో ఆర్‌పీ వెంకటేశ్వర నాయక్ వివరించారు.

కేవీకే ప్రణాళిక భేష్



వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తున్న జీఎంవీ ప్రసాద్‌రావు

దర్శి: స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో కార్య ప్రణాళిక బాగుందని కృష్ణ జోన్ సహ వ్యవసాయ పరిశోధనా సంచాలకులు డాక్టర్ జీయంవీ ప్రసాద్‌రావు అభినందించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. కేవీకేలో ప్రదర్శనా క్షేత్రాలు సందర్శించి ఆయా విభాగాల శాస్త్రవేత్తలను.. చేస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. ఆచార్య ఎన్‌జీ రంగా అపరాల అధిపతి డాక్టర్ యంవీ రమణ, కేవీకే సమన్వయకర్త డాక్టర్ ఎన్‌వీవీఎస్ దుర్గాప్రసాద్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఓటరు సర్వే



మాట్లాడుతున్న లోకేశ్వరరావు

దర్శి: నిష్పక్ష పాతంగా ఓటరు సర్వేలు జరిపించామని, ఈఆర్‌ఓ ఎంపీఎస్ లోకేశ్వరరావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో స్పెషల్ సమ్మరీరివిజన్–2024లో భాగంగా హౌస్‌టూహౌస్ సర్వేపై సమావేశం మంగళవారం జరిగింది. రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. తహసీల్దార్ జ్వాలానరసింహం, నగరపంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు, దర్శి ఉపతహసీల్దార్ రవిశంకర్, ఏఎస్‌ఓ ఇ. ప్రసాద్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ యం. రామారావు, నాయకులు వెన్నపూస వెంకటరెడ్డి, వెంకటరవి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, హనుమంతరావు, కరుణానిధి, పాపారావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండాలి

పుల్లలచెరువు: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండాలని ఎంఈవోలు శామ్యూల్‌జాన్, ఇందిర ప్రసాద్ అన్నారు. మండలంలోని పిడికిటివానిపల్లి జెడ్పీ పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి, శుచిగా ఉండేలా నాణ్యమైన భోజనం అందించాలన్నారు. మెనూ విషయం రాజీ పడవద్దని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రమైన ప్రదేశంలో వంట తయారు చేయాలన్నారు. రోజూ ఉపాధ్యాయులు భోజనం తనిఖీ చేసి రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. విద్యార్థుల నుంచి భోజనం విషయంలో ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సత్తా చాటిన జెడ్పీ విద్యార్థులు

దొనకొండ: ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్, సాఫ్ట్ బాల్ పోటీల్లో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటి రాష్ట్ర స్థాయిఅ క్రీడా పోటీలకు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు కె.నరసింహారావు తెలిపారు. హ్యాండ్ బాల్ పోటీల్లో పెద్దపోగు ఏసోబు, అన్నం గురుక్రిష్ణ, సాఫ్ట్ బాల్ పోటీల్లో వెంకటేశ్వర్లు, అన్నం గురుక్రిష్ణ, రేపూడి స్నేహ, సుమిత్ర, చంద్రశేఖర్, నీలం పాటి రాజు, తమ్మిశెట్టి అరవింద్ ఎంపికయ్యారు. హెచ్‌ఎం వి.వి రామాంజనేయులు, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించారు. రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

జాషువా జయంతిని జయప్రదం చేయండి

దర్శి: గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలు జయప్రదం చేయాలని ఎంపీపీ సుధారాణి కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం కర పత్రాలను ఆవిష్కరించారు. కవులు, కళాకారులకు పౌర సన్మానం ఉంటుందని చెప్పారు. జీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరం వెంకటేశ్వర్లు, ప్రకృతి వైద్య నిపుణులు వైవీ రెడ్డి, దళిత సేన నాయకులు కండ్లగుంట మార్కు, ప్రేమ్ కుమార్, ప్రసాద్, మోషె, ఏసుదాసు, కోటేష్ పాల్గొన్నారు.

అందరికీ వైద్యం.. ప్రభుత్వ ధ్యేయం



పాదిలిలో రోగిని పరీక్షిస్తున్న ఆరోగ్య సిబ్బంది



వృద్ధుడిని పరీక్షిస్తున్న డాక్టర్ నాయబ్ రసూల్



పాతచెర్వు తండాలో చేస్తున్న సర్వే

పొదిలి రూరల్: ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ధ్యేయమని ఉప్పలపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి సుగుణకుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఏఎన్‌ఎంలు, ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు క్షేత్ర స్థాయిలో ఇంటింటి సర్వే చేస్తున్నారని తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

పుల్లలచెరువు: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదని ఎంపీడీవో మరియదాసు అన్నారు. మంగళవారం ఆయన పలు గ్రామాల్లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేల తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుల్లలచెరువు సీహెచ్‌ఓ జలీల్ మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు యాప్‌లో నమోదు చేయాలన్నారు. సర్వేలో బీపీ, సుగర్, హిమోగ్లోబిన్, కంటి, ఇతర ఆరోగ్య పరీక్షలు చేస్తామన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రతి ఒక్కరికి పూర్తి ఆరోగ్య భరోసా కల్పిస్తున్నామని కె.ఎస్.పల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి నాయబ్‌రసూల్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని కంచిపల్లెలో ఇంటింటా సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం బాగాలేని వారి వద్దకు వెళ్లి ప్రత్యేక వైద్య పరీక్షలు చేశారు. పట్టణంలోని పలు వీధుల్లో ఇంటింటి సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునేందుకు ఇంటింటా తిరుగుతూ వారి ఆరోగ్య వివరాలు సేకరించి అనారోగ్యానికి గురైన వారిని గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అక్టోబర్ 7వ తేదీన అర్బన్ పీహెచ్‌సీలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ షరీఫ్, ఆరోగ్య సూపర్‌వైజర్లు సుధారాణి, రాజేశ్వరి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో జెడ్పీ బాలికల ప్రతిభ



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



విజేతలతో ఉపాధ్యాయులు



క్రీడాకారులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఎస్తేరు గ్లోరామేరి, పీడీ సతీష్



గెలుపొందిన విద్యార్థులతో హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి, జాహ్నవిప్రియ

గిద్దలూరు రూరల్: నియోజకవర్గ స్థాయి ఆటల పోటీల్లో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు విజేతలుగా నిలిచారు. నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్స్ ఈ నెల 21వ తేదీ నుంచి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో పోటీలు నిర్వహించారు. పోటీల్లో అండర్–17 విభాగంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు త్రో బాల్ క్రీడలో బేస్తవారిపేట మండలం విద్యార్థులతో గెలుపొందారు. త్వరలో గెలుపొందిన తమ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొనను న్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూషణరెడ్డి, మండల కన్వీనర్ జి.శోభన్, పీఈటీలు ధనలక్ష్మి, లక్ష్మి, ఉపాధ్యాయినులు భారతి, హైమావతిలు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

కొమరోలు: స్థానిక సర్వైట్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు సర్వైట్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్తేరు గ్లోరామేరీ, పీడీ సతీష్ తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గ స్థాయిలో గిద్దలూరు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో అండర్–14 కేటగిరిలో హైజంప్‌లో జి.తన్మయి ప్రథమ స్థానం, 400 మీటర్ల పరుగు పందెం, డిస్కస్ త్రోలో షేక్ నసీహన్ ద్వితీయ స్థానం, షాట్‌పుట్‌లో ఎ.హిమవర్షిణి ద్వితీయ స్థానం పొందారు. అండర్–17 కేటగిరిలో ఎంవీ అనుప్రియ 100, 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, ఎస్.గురులక్ష్మి హమీద్‌త్రోలో ప్రథమ స్థానం, జి.సమీరారెడ్డి డిస్కస్‌త్రోలో ద్వితీయ స్థానం, బి.భరత్ లాంగ్‌జంప్‌లో, 100, 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, డీవీ శ్రీకాంత్ 1500 మీటర్లు, 3000 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, ఎ.ఈవంత్ డిస్కస్‌త్రోలో ప్రథమ స్థానం, డీవీఎస్ మంజునాథ్ హమీద్ త్రోలో ప్రథమ స్థానం, ఎం.శ్రీచరణ్ హైజంప్‌లో ద్వితీయ స్థానం, అజయ్ ట్రిపుల్ జంప్‌లో ద్వితీయ స్థానం పొందారు. వీరందరినీ పాఠశాల సిబ్బంది అభినందించారు.

పెద్దదోర్నాల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక కావడంపై ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలకు చెందిన వీరాంజనేయులు, మహేష్, రాబిన్ తెరీశాలు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక కావటంపై వారు హర్షం వ్యక్తం చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ రామానాయక్ తెలిపారు. అక్టోబర్‌లో తూర్పుగోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ మస్తాన్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, నాగమూర్తి, అయూబ్‌లు అభినందించారు.

క్రీడా పోటీల్లో మార్కాపురం జెడ్పీ విద్యార్థుల ప్రతిభ

మార్కాపురం టౌన్: మార్కాపురం నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగిన వివిధ క్రీడా పోటీల్లో జెడ్పీ బాయ్స్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఫిజికల్ డైరెక్టర్ జాహ్నవి ప్రియ, హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. 100, 200, 400 మీటర్ల ట్రిపుల్ జంప్‌లో మణికంఠ, షాట్‌పుట్‌లో విలియం, సాయికిరణ్, ఎస్‌రాజు, డిస్కస్ త్రోలో గురవయ్య, హైజంప్‌లో సంతోష్, విజయ్, బ్యాడ్మింటన్‌లో నారాయణ, ఠాగూర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ కృష్ణగౌడ్ తెలిపారు. న్యాయవాది పిన్నిక నాగార్జున విద్యార్థులు, ఉపాధ్యాయులకు భోజన సౌకర్యం కల్పించారు.

వైఎస్సార్ బీమా నగదు అందజేత



బీమా నగదు అందజేస్తున్న సర్పంచ్

కొనకనమిట్ల: మండలంలోని గనివానిపాడు గ్రామానికి చెందిన చింతగుంట్ల మరియదాసు ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. ఆయన భార్య మరియమ్మకు వైఎస్సార్ బీమా పథకం కింద రూ.10 వేల నగదును మంగళవారం గ్రామ సర్పంచ్ పాలూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డికి ఘన సన్మానం



ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది

త్రిపురాంతకం: మండల పరిషత్ అధ్యక్షుడిగా రెండేళ్లు పూర్తిచేసుకున్న కోట్ల సుబ్బారెడ్డిని కార్యాలయ అధికారులు ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుబ్బారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ సాంబశివరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి కోట్ల సుబ్బరెడ్డి అధిక ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల చెంతకు తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు సకాలంలో అందే విధంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఏపీఓ సుజాత, ఈఓఆర్‌డీ మురళీమోహన్ ఉన్నారు.

సైన్స్ సెమినార్‌లో మార్కాపురం విద్యార్థినికి అవార్డు



జ్యూరీ అవార్డు అందుకుంటున్న చంద్రిక

మార్కాపురం టౌన్: మార్కాపురం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని వైవిటి చంద్రిక విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో ఆరో స్థానంలో నిలిచి ప్రత్యేక జ్యూరీ అవార్డు అందుకున్నట్లు హెచ్‌ఎం శ్రీదేవి తెలిపారు. మిల్లెట్స్ ఏ సూపర్ ఫుడ్ అనే అంశంపై చంద్రిక ప్రదర్శనకు జ్యూరీ అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ బి. ప్రతాప్‌రెడ్డి చేతులమీదుగా అవార్డు అందుకున్నట్లు చెప్పారు. శనివారం ఒంగోలులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో చంద్రిక ప్రథమ స్థానం సాధించడంపై పండిత పరిషత్ రాష్ట్ర కార్య దర్శి రవిచంద్ర అభినందించారు.

విజయవంతంగా నా భూమి నాదేశం



గొట్లగట్టు కేజీబీవీలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



తర్లుపాడులో మనమట్టి మనదేశం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొనకనమిట్ల: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మండలంలోని గొట్లగట్టు కేజీబీవీలో నా భూమి–నాదేశం కార్యక్రమం మంగళవారం సాయంత్రం ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. విద్యార్థులతో జాతీయత ప్రతిజ్ఞ చేయించారు. అన్ని గ్రామాల్లో ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను విజయవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి తెలిపారు.

తర్లుపాడు: దేశరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌరవించుకునేందుకు మన మట్టి.. మన దేశం కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సేకరించిన మట్టి, ధాన్యంను పాఠశాల నుంచి ఎంపీడీఓ ఆఫీసుకు ఊరేగింపుగా తీసుకెళ్లి అందించారు. దేశ భక్తి గీతాలు ఆలపించి, నినాదాలు చేశారు. భరత మాత, నేతాజీ వేషాలతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రామ సుబ్బారెడ్డి, మంగళకుంట పంచాయితీ కార్యదర్శి కె శ్రీనివాసులు, పాఠశాల పీడీ సీహెచ్ చెంచయ్య, సీఆర్‌ఎంటి ఎం.ప్రభాకర్, ఏరువ పాపిరెడ్డి, బాలయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకాశవాణిలో స్వచ్ఛత హీ సేవ



చెత్త తొలగిస్తున్న ఆకాశవాణి సిబ్బంది

మార్కాపురం: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆకాశవాణి కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ సుభాష్, ట్రాన్స్‌మిషన్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ చుండూరు మాణిక్యరావు సూచించారు. మంగళవారం సాయంత్రం ఆకాశవాణి కేంద్రంలో స్వచ్ఛత హీ సేవలో భాగంగా పరిసరాలను సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ఆకాశవాణి సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

దొనకొండ: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి తెలిపారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో పోషకాహార మాసోత్సవాలు ఐసీడీఎస్ సీడీపీఓ భారతి సమక్షంలో మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ ఉషామురళి, తహసీల్దార్ యం.సువర్ణ, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఎంఈఓ ఎస్.సాంబశివరావు ముఖ్య అతిథులుగా ప్రసంగించారు. అనంతరం గర్భిణులకు సీమంతం చేశారు. డీటీ శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ సుభాషిణి, ఎఫర్ట్ సంస్థ టీమ్ జెస్సీ గ్లోరీ, నాసరమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డి



వితలాపురంలో పూజలు చేస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

భక్తిశ్రద్ధలతో ఏకదంతునికి పూజలు



డాక్టర్ కనకదుర్గను సన్మానిస్తున్న నిర్వాహకులు

మార్కాపురం: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మార్కాపురం పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఆడిటర్ నారాయణరెడ్డి ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద మంగళవారం వైఎస్సార్ సీపీ కౌన్సిలర్, శ్రీశైల దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యురాలు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆమెను శ్రీనివాస రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. వినాయక మండపం వద్ద మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ సతీమణి, మాజీ కౌన్సిలర్ లీలావతి, వక్కలగడ్డ రాధిక అన్నదానాన్ని ప్రారంభించారు.

వైఎస్సార్ సీపీ నేతల ఆధ్వర్యంలో అన్నదానం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావాలని కోరుతూ కంభం రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద కౌన్సిలర్ డి.ప్రసాద్, పార్టీ నాయకులు డీవీఆర్, గౌస్ మొహిద్దీన్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేశారు. చెన్నారెడ్డి, పంబి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొమరోలు: స్థానిక బీసీ కాలనీలో మండపాలు ఏర్పాటు చేసి 9 రోజులుగా గణనాథునికి పూజలు అందిస్తున్నారు. మంగళవారం నిమజ్జనం చేశారు.

తాళ్ళూరు (ముండ్లమూరు): మండలంలోని వితలాపురంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. మానం ఇంద్రసేనారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కోలాహలంగా వినాయక నిమజ్జనం

దొనకొండ: మండలంలోని ఇండ్లచెరువులో వైఎస్సార్ సీపీ యూత్, యాదవ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు వినాయక విగ్రహాలను మంగళవారం నిమజ్జనానికి తరలించారు.

ముండ్లమూరు: వినాయక విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని తమ్మలూరు, వేములబండ, పసుపుగల్లు గ్రామాల్లో ఉత్సాహంగా స్టెప్పులు వేశారు. పసుపుగల్లులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు చింతా శ్రీనివాసరెడ్డి, సూది దేవర అంజయ్య, బిజ్జం కృష్ణారెడ్డి, బంకా నాగిరెడ్డి, మేడగం వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

జాతీయ భావం పెంపొందించుకోవాలి

పొదిలి: మన దేశం, మనమంతా ఒక్కటే అనే జాతీయతా భావం విద్యార్థి దశ నుంచే పెంపొందించుకోవాలని ఎంఈఓ మామిళ్లపల్లి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మన దేశం.. మన మట్టి కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ.. జాతీయ నాయకులను, వారు అందించిన సేవలను, చేసిన త్యాగాలను సందర్భానుసారం స్మరించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కుమార్‌రెడ్డి, రోజారాణి, బి.వి.రెడ్డి, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలి

బేస్తవారిపేట: అర్హులు అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి.రంజాబీ అన్నారు. మంగళవారం స్థానిక ఇస్లాంపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి జహ్వాల్ కైసర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకునేందుకు సహకరించిన చిన్నారి తల్లిదండ్రులు సిద్దయ్య, రజియాలకు కృతజ్ఞతలు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త షంషాద్‌బీ పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో శ్రవణ నక్షత్ర పూజలు



ప్రత్యేక అలంకరణలో శ్రీవారి ఉత్సవమూర్తులు

కొనకనమిట్ల: మండలంలోని వాగుమడుగు పంచాయతీ రేగడపల్లి గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం శ్రీవారి జన్మనక్షత్రం శ్రవణ నక్షత్రం సందర్భంగా స్వామి వార్లకు అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు విజయకాంత్‌శర్మ భూదేవి, శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారిని వెండి కిరీటాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వాహనాల తనిఖీ

- 18 వాహనాలకు రూ.35 వేల జరిమానా



పత్రాలు పరిశీలిస్తున్న అధికారులు

పొదిలి: స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ జె.సుందరరావు, దర్శి ఎంవీఐ రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. వాహనాలను తనిఖీ చేసి 18 మందికి రూ.35 వేలు జరిమానా విధించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడం, సరైన పత్రాలు లేనివారికి జరిమానా తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో డిపో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌డీఎం వలి, బీఎస్ వాసు తదితరులు పాల్గొన్నారు.


కేవీకేలో స్వచ్ఛతా సేవ



పరిసరాలు శుభ్రం చేస్తున్న శాస్త్రవేత్తలు

దర్శి: కేవీకేలో స్వచ్ఛతా సేవా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. శాస్త్రవేత్తలు, కేవీకే సిబ్బంది ప్లాస్టిక్ వ్యర్థాలు తీసి కాల్చివేశారు. శాస్త్రవేత్త వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛతా సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ పరిసరాలతో పాటు పర్యావరణానికి పెద్ద పీట వేయాలని కోరారు.


విద్యార్థుల అభ్యున్నతికి ప్రోత్సాహక నగదు



వరల్డ్ రివర్స్ డేపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఎం మౌలాలీ

తర్లుపాడు: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న మండలంలోని లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం షేక్ మౌలాలి ప్రభుత్వం ప్రోత్సాహకంగా అందించిన 20 వేల రూపాయల నగదును విద్యార్థుల కోసం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం వరల్డ్ రివర్స్ డే సందర్భంగా విద్యార్థులకు జల వనరులపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ కోసం నదులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో నీటి వనరులను కలుషితం చేయరాదని చెప్పారు.

పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలి



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

పెద్దదోర్నాల: పుట్టిన వెంటనే బిడ్డలకు తల్లిపాలు పట్టిస్తే బిడ్డల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భార్గవి పేర్కొన్నారు. మండల పరిధిలోని పోతన్న గూడెం, అయ్యన్నకుంటల్లో పోషకాహార శిబిరంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణులు, బాలింతలు, రక్తహీనత నివారించుకునేందుకు ఆకుకూరలు విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. గర్భిణులు అందుబాటులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి కేంద్రాలు అందించే పౌష్టికాహారం తీసుకోవటంతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తల సలహాలు, సూచనలు తీసుకోవాలని కోరారు. అంగన్‌వాడీలు రాజేశ్వరి, మరియమ్మ, విజయ, ఆశావర్కర్ మల్లీశ్వరి పాల్గొన్నారు.

పగటి పూట కరెంట్ ఇవ్వండి

చీమకుర్తి: రైతులకు పగటి పూట నిరంతరం 9 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎలక్ట్రికల్ ఎస్ఈ కేవీజీ సత్యనారాయణ తెలిపారు. చీమకుర్తి విద్యుత్ సబ్‌డివిజన్ స్థాయిలో మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జగనన్న కాలనీల్లో గృహ వినియోగదారులకు విద్యుత్ సర్వీస్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని ఎస్ఈ సత్యనారాయణ సిబ్బందికి సూచించారు. దర్శి డివిజన్ ఈఈ ఎస్‌ఏ కరీం, చీమకుర్తి డీఈ డీ.వెంకట కృష్ణారెడ్డి, ఏఈ వి. శ్రీనివాసరావు, అకౌంట్స్ ఆఫీసర్ చినబాబు, జూనియర్ ఇంజినీర్‌లు పాల్గొన్నారు.